www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
శనివారం | జనవరి 25, 2025 | సంపుటి-1 | సంచిక-44 | పేజీలు-7

## పొగ మంచుతో జరభద్రం..!

### రహదారులకు కమ్మేస్తున్న మంచు

**గుమ్మడిదల, జనవరి 24(సిరి న్యూస్):**



రహదారులను పొగ మంచు కమ్మేస్తున్నది. శుక్రవారం ఉదయం రహదారి పైన పారిశ్రామికవాడలో ఉదయం నుండి పొగ మంచు కమ్మేయడం వలన వాహనదారులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. ప్రయాణం కష్టంగా మారింది. మంచు తెరను చీల్చుకొని వాహనదారులు రోడ్డుపైన ప్రయాణం చేయడం ప్రమాదంతో కూడిందని వాహనదారులు అంటున్నారు. వర్షాన్ని తలపించే విధంగా మంచు ఏర్పడింది. ఉదయం 9 గంటల వరకు కూడా మంచు కమ్ముకొని ఉంది. ప్రధాన రహదారుల గుండా మంచు కమ్మేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రయాణికులు చూచిపోవలసిన అవసరం ఎంతైనా ఉంది మండల కేంద్రమైన గుమ్మడిలలోని పారిశ్రామిక అవార్డులో మంచు పడుతున్న విషయాన్ని అనువుగా తీసుకొని పరిశ్రమల నుండి వాయు కాలుష్యాన్ని బయటకు వదిలిస్తున్నారు దీంతో పొగ మంచుతోపాటు వాయు కాలుష్యం పొగతో నిండిపోవడం వల్ల ప్రధాన రహదారి గుండా పోయే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామాలలో పొగ మంచు ఇండ్లను సైతం కమ్మి వేసినది. వాహనదారులు పొగ మంచు విషయంలో కాస్త జాగ్రత్త తీసుకొని రోడ్డుపై ప్రయాణం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.



# కాంగ్రెస్‌లో.. అసమ్మతి సెగ!

**పటాన్‌చెరులో రోడ్డెక్కిన విబేధాలు**

**ఎమ్మెల్యే గూడెం వర్సెస్ కాట**

## పరువుతీస్తున్న ఆధిపత్య పోరు

సీఎం దృష్టికి పటాన్‌చెరు వ్యవహారం ?
కాంగ్రెస్ నేతల అరెస్టుతో మరింత పెరగనున్న దూరం
విబేధాలపై జిల్లా మంత్రి మౌనం ?
వర్గపోరుపై టీపీసీసీ సీరియస్ ?
ఎంక్వయిరీ సిద్దమవుతున్న అధిష్టానం ?

2

కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు బజారున పడుతున్నాయి...సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో గురువారం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిపై నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ వర్గీయుల నిరసన...ధర్నా..ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితో వర్గ విబేధాలు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను విస్మరిస్తున్నారని, దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మనుగడ లేకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో మూడు గ్రూపులు నడుస్తుండగా ప్రధానంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కాట శ్రీనివాస్‌గౌడ్ వర్గీయుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్టానం కానీ, ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ్మ మౌనం వహించడం వెనుక ఆంతర్యమేమిటోనని గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినా రాజధానికి సమీపంలో ఉన్న పటాన్‌చెరులో మాత్రం మూడు ముక్కలాట నడుస్తోంది. ఇక్కడి వ్యవహారంపై టీపీసీసీ సీరియస్‌గా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. - (ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

## అమలు గాని హామీలతో కాంగ్రెస్ అరాచకం

ఇలాంటి పాలన కొనసాగితే తెలంగాణ రాష్ట్రం ఆగం

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

3



## హింసాత్మక ఘటనలను ఉపేక్షించేది లేదు

హైదరాబాద్ మల్టిజోన్ 2 ఐజీ సత్యనారాయణ

పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి నేపథ్యంలో ఐజీ పర్యటన

దాడికి పాల్పడిన 43 మందిని గుర్తించి కేసు నమోదు

3



# కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ..!

**పటాన్‌చెరులో రోడ్డెక్కిన విబేధాలు**
**ఎమ్మెల్యే గూడెం వర్సెస్ కాట**
**పరువుతీస్తున్న ఆధిపత్య పోరు**
**సీఎం దృష్టికి పటాన్‌చెరు వ్యవహారం ?**
**కాంగ్రెస్ నేతల అరెస్టుతో మరింత పెరగనున్న దూరం**
**విబేధాలపై జిల్లా మంత్రి మౌనం ?**
**వర్గపోరుపై టీపీసీసీ సీరియస్ ?**
**ఎంక్వయిరీ సిద్ధమవుతున్న అధిష్టానం ?**

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) :

పదేళ్ళుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అష్టకష్టాలు పడి ఎట్టకేలకు ఈసారి అధికారం చేపట్టింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో పూర్తి స్థాయిలో అసెంబ్లీ స్థానాలను గెలుపొందక పోయినా అధికారం ఉండడంతో ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలదే పెత్తనం కొనసాగుతుంది. మిగతా నియోజకవర్గాలకు భిన్నంగా పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు రోజురోజుకు పెరుగుతుంది. అందుకు తాజా ఉదాహరణే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డెక్కి స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టడం జరిగింది. ఈ నియోజకవర్గం నుండి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన గూడెం మహిపాల్‌రెడ్డి తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాలతో ఆరు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు మాత్రం కాంగ్రెస్‌లోకి వెళ్ళలేదు. దీంతో ఒంటరిగానే ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరారు. ఉమ్మడి జిల్లాలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో గూడెం ఒక్కరే కాంగ్రెస్‌లో చేరడం విశేషం. ఆయన కాంగ్రెస్ చేరికను మొదటినుంచి కాట శ్రీనివాస్‌గౌడ్ వర్గీయులతో పాటు మరికొందరు కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకిస్తూ వస్తున్నారు. దీంతో చిలికిచిలికి గాలివానలాగా వర్గపోరు పెరిగిపోయింది. ఇక్కడ కాట వర్గంతో పాటు నీలం మధు వర్గం కూడా ఉంది. ఎమ్మెల్యే చేరికతో కాంగ్రెస్ పార్టీ మూడు వర్గాలుగా విడిపోయింది. ఇలావుండగా దాడికి పాల్పడిన వారిలో 41 మంది కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేయడంతో విబేధాలకు మరింత ఆజ్యం పోసినట్లయిందని పలువురు భావిస్తున్నారు.

**గొడవలకు కారణమేంటి...?**

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నప్పటికీ ఆ పార్టీ నేతలు అంతగా ఆదరించడం లేదనే విమర్శలున్నాయి. ఇందుకు ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలేనని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను కాదని, బీఆర్‌ఎస్‌కు చెందిన తన అనుచరులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారనేది కాంగ్రెస్ పార్టీ నేతల ఆరోపణ. అధికారిక కార్యక్రమాల్లో సైతం కాంగ్రెస్ నేతలను కాదని బీఆర్‌ఎస్ నాయకులకు అవకాశం కల్పిస్తూ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బీఆర్‌ఎస్ నుండి గెలుపొంది కాంగ్రెస్ లో చేరినప్పటికీ తన కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటో పెట్టుకోవడానికి ఇష్టపడని వ్యక్తిని కార్యకర్తలు ఎలా జీర్ణించుకుంటారనేది వారి వాదన. జిల్లాకు చెందిన మంత్రిని సైతం అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానించకుండా తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని ఆరోపించిన విషయం తెలిసిందే. మరో వైపు ఎమ్మెల్యే కూడా స్పందిస్తూ తాను నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుంటే కొందరు జీర్ణించుకోలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, ప్రజల అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే గూడెం చెప్పుకుంటున్నారు.

**జిల్లా మంత్రి మౌనమేలనో..?**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉమ్మడి జిల్లాలో మంత్రిగా దామోదర్ రాజనర్సింహ్మ పెద్దన్నగా కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీని జిల్లాలో బలోపేతం చేయడమే కాకుండా రానున్న ఎలాంటి వర్గపోరు లేకుండా చూడాల్సిన బాధ్యత మంత్రిపై ఉంది. అంతేగాకుండా సంగారెడ్డి జిల్లాకు చెందిన జగ్గారెడ్డి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇద్దరు కీలక నేతలు జిల్లాలో ఉన్నప్పటికీ అంగ, అర్థ బలం కలిగిన పటాన్‌చెరు నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ కుమ్ములాటలను ఆపలేక పోతున్నారనే ప్రచారం సాగుతోంది. ఒకదశలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి పార్టీ పరంగా చెక్ పెట్టడానికే గ్రూపు రాజకీయాలు నడిపిస్తున్నట్లు పార్టీ కార్యకర్తలే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేతో అసలు విబేధాలు ఎవరితో నడుస్తున్నాయనే దానిపైనే చర్చ జరుగుతుంది. కావాలని కొందరిని రెచ్చగొట్టి ఎమ్మెల్యేపై బురదజల్లే రాజకీయాలు చేయిస్తున్నారని గూడెం అనుచరవర్గం ఆరోపిస్తున్నారు.

**సీఎం దృష్టికి కుమ్ములాటలు...?**

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్సెస్ కాంగ్రెస్ నేతల మధ్య నెలకొన్న విబేధాలు రోడ్డుకెక్కడంతో కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్ళినట్లు విశ్వసనీయ సమాచారం. విదేశీ పర్యటన ముగించుకొని రాగానే సీఎం ఈ విషయంలో ఆరా తీసినట్లు తెలిసింది. ఈ విషయంలో నిజానిజాలు తెలుసుకునేందుకు అధిష్టానం ఇద్దరు ఎమ్మెల్యేలతో ఎంక్వయిరీ చేయించనున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా సొంత పార్టీలోనే వర్గపోరు సాగడంపై పార్టీకి తలనొప్పిగా మారిందనేది స్పష్టమవుతోంది. ఇప్పటికైనా అధిష్టానం సీరియస్‌గా తీసుకొని విబేధాలకు చెక్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తలు కోరుతున్నారు.

# పెచ్చులూడిన అంగన్‌వాడీ భవనం పైకప్పు

**చిన్నారులకు గాయాలు**
**పరామర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే**



నారాయణఖేడ్, జనవరి 24 సిరి న్యూస్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో భవనం పైకప్పు పెచ్చులూడిన ఘటనలో ఐదుగురు చిన్నారులు గాయపడ్డారు. స్పందించిన సిబ్బంది వెంటనే చిన్నారులను నారాయణఖేడ్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. సమాచారం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ క్రాంతి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆస్పత్రిలో ఉన్న పిల్లలను పరామర్శించారు. చిన్నారులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. చిన్నారులకు చిన్న గాయాలయ్యాయని వారికి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ముగ్గురిని డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని, మిగతా ఇద్దరినీ అబ్జర్వేషన్ లో పెట్టి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగుందని ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించడం జరిగిందని, బాధ్యులైన వారిపై కఠించారు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# వ్యవసాయ పనుల్లో మహిళా ఉపాధ్యాయులు



మనోహరాబాద్, జనవరి 24 సిరి న్యూస్

మహిళా ఉపాధ్యాయులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా గడిపారు. మండలంలోని రంగాయిపల్లి ఉన్నత పాఠశాల కు చెందిన మహిళ ఉపాధ్యాయులు అరుణ్ జ్యోతి, భాగ్యలక్ష్మి లతోపాటు పలువురు ఉపాధ్యాయురాళ్ళు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలాలకు వెళ్లి వరి నాటు వేశారు. రేపటి రోజుల్లో పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు పాఠాల బోధనతో పాటు వ్యవసాయ రంగంలో చేపట్టే పనులపై అవగాహన కల్పిస్తామని ఉపాధ్యాయురాలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు





**పంటలు సాగు చేసే భూములకే రైతు భరోసా**
**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ**
**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
**గుంతపల్లి గ్రామసభకు హాజరైన కలెక్టర్**

సంగారెడ్డి,జనవరి 24 (సిరి న్యూస్) :

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నజిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం, గుంతపల్లి లో జరిగిన గ్రామసభ కు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన ఇల్లు లేని నిరుపేద ప్రజలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్లు మంజూరు కాలేదని, రేషన్ కార్డు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకొని వారు మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అంశమ పథకాలు అందించడం కోసం 15 రోజులుగా అధికారులు జరిపారని సర్వేలో అధికారుల సేకరించిన వివరాలను గ్రామసభలు చర్చించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరం ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా కింద ప్రతి పంట ప్రభుత్వ ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రెండు పంటలకు 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పంటలు సాగుచేసిన భూములకే రైతు భరోసా అందుతుందన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు, బీడు భూములకు రైతు భరోసా ఇవ్వమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ తాసిల్దార్ ఎంపీడీవో, అధికారులు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పథకం ద్వారా మంచినీటి సరఫరాకు రూ.13.5కోట్లు నిధులు మంజూరు





## పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

**నారాయణఖేడ్ జనవరి 24 (సిరిన్యూస్) :**

నారాయణఖేడ్ పట్టణంలో అమృత్ 2.0 పథకం ద్వారా మంచినీటి సరఫరా కోసం నిధులు మంజూరయ్యాయి. వాటికి సంబంధించిన పనులకు జహీరాబాద్ ఎంపీ, సురేష్ కుమార్ శెట్కర్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ చేశారు. ఈ పథకంద్వారా జర్నలిస్టు కాలనీలో రూ.13కోట్ల 50లక్షలతో వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో వేలకోట్ల రూపాయలను కమిషన్లను దండుకుంది కానీ ఎక్కడ కూడా సరిగ్గా నీరు అందివ్వలేకపోవడం సిగ్గు చేటన్నారు. అలాగే గ్రామాలలో తండాలలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన నీటీ సమస్య ఉందన్నారు. ఈవిషయాన్ని గమనించిన మా ప్రభుత్వం ఎక్కడా కూడా నీటి సమస్య ఉండకూడదని తగు చర్యలు చేపడుతున్నం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కర్,వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మరియు వివేకానంద, తదితరులు పాల్గొన్నారు.

# హింసాత్మక ఘటనలను ఉపేక్షించేది లేదు

**హైదరాబాద్ మల్టిజోన్ 2 ఐజీ సత్యనారాయణ**

**పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి నేపథ్యంలో ఐజీ పర్యటన**

**దాడికి పాల్పడిన 43 మందిని గుర్తించి కేసు నమోదు**




**పటాన్ చెరు, జనవరి 24 సిరి న్యూస్:**

అప్రజాస్వామిక పద్ధతిలో జరిగే ఏలాంటి హింసాత్మక సంఘటనలను ఉపేక్షించేది లేదని, అలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ మల్టిజోన్ 2 ఐజీ సత్యనారాయణ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు, పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి నేపథ్యంలో ఐజీ సత్యనారాయణ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. శుక్రవారం పటాన్ చెరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఐజీ గురువారం జరిగిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన దాడికి సంబంధించిన వివరాలను సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన 43 మందిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఐజీ సత్యనారాయణ మాట్లాడుతూ... హైదరాబాద్ మల్టీజోన్ 2లో గద్వాల్, పటాన్ చెరు మినహా ప్రజాపాలన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య జరిగిన సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన సంఘటనకు సంబంధించి అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు జరిగిన అన్ని పరిణామాలు తమ నియంత్రణలో ఉన్నాయని తెలిపారు. క్యాంప్ కార్యాలయం వద్ద ఘటన జరగటం వెనుక ఉన్న శక్తులను గుర్తిస్తామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి, క్రైమ్ సీఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వృక్షం పడి వ్యక్తి మృతి

**వెల్దుర్తి జనవరి 24 సిరి న్యూస్:**

భారీ వృక్షం పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఆరెగూడెం గ్రామ శివారులో రాత్రి చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్లితే వెల్దుర్తి మండలం లోని ఆరెగూడెం గ్రామ శివారులోని హల్దీ వాగు బ్రిడ్జి సమీపంలో రైతు తన వ్యవసాయ క్షేత్రంలో పెరిగిన భారీ వృక్షాన్నిజెసిబి సహాయంతో తీసే క్రమంలో ఒక్కసారిగా అదుపుతప్పి జెసిబి పై భారీ వృక్షం పాడడంతో అక్కడే పని చేస్తున్న ఆరెగూడెం గ్రామానికి చెందిన కౌడే బీరయ్య కు (45)తీవ్ర గాయాలయ్యాయి మెరుగైన చికిత్స కోసం మెదక్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బీరయ్య మృతి చెందాడు. దీంతో చెట్టుకు అనుకుని ఉన్న విద్యుత్ తీగలు భారీ వృక్షం పడి వెల్దుర్తి నుండి మెదక్ వెళ్లే రహదారి పూర్తిగా స్తంభించి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది విషయం తెలుసుకున్న వెల్దుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుకు అడ్డంగా ఉన్న భారీ వృక్షాన్ని తొలగిస్తున్నారు.





# అమలు గాని హామీలతో కాంగ్రెస్ అరాచకం

**ఇలాంటి పాలన కొనసాగితే తెలంగాణ రాష్ట్రం ఆగం**

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి, జనవరి 24 (సిరి న్యూస్) :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుగాని హామీలిచ్చి అరాచకం సృష్టిస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విమర్శించారు. శుక్రవారం సదాశివపేట పట్టణంలోని 16, 24,వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో చింత ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం రూ.2.85 కోట్లతో చేపట్టిన పనులను ప్రారంభించారు. సదాశివపేట బసవేశ్వర్ స్టాచు నుంచి అయ్యప్ప ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ వరకు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, 10వ వార్డులో రూ.48.50 లక్షలతో సిసి డ్రైన్ పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అసలైన అర్హులకు అందజేయాలన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్, నాయకులు శివరాజ్ పాటిల్, ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష, కోడూరి అంజయ్య, సాతని శ్రీశైలం, మోబిన్, వీరేశం, సత్యం, మున్సిపల్

# పేకాట రాయుళ్ల అరెస్టు

**సిద్దిపేట, జనవరి 24 సిరి న్యూస్:**



సిద్దిపేట జిల్లా చేర్యాల చెరువు కట్ట పక్కన ఉన్న చేర్యాల పట్టణ ప్రముఖ రాజకీయ నాయకుని వ్యవసాయ క్షేత్రంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి 06 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 15,954/- వేల రూపాయలు, 06 మొబైల్ ఫోన్లు, 5 మోటార్ సైకిళ్ళు మోటార్ స్వాధీనం చేసుకున్నారు.

# ఓఆర్ఆర్పై కోళ్ల దాన లారీ దగ్ధం

**అమీన్ పూర్, జనవరి 24(సిరి న్యూస్):**

ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదవశాత్తు కోళ్ల దాన తీసుకెళ్తున్న లారీ శుక్రవారం దగ్ధమైంది. మహారాష్ట్ర నుంచి విశాఖపట్టణం కోళ్ల దానతో వెళ్తుండగా కిష్టారెడ్డి పేట్ వద్ద లారీ టైర్ లలో అకస్మాత్తుగా మంటలు చిల్లరేగినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ అప్రమత్తమై లారీని నిలిపి వేసినప్పటికీ లారీ పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు పటాన్ చెరు నుంచి ఫైర్ ఇంజన్ తో వచ్చి మంటలను ఆర్పి వేశారు. పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మైనంపల్లి రోహిత్‌రావు



**మెదక్ టౌన్, జనవరి 24 సిరి న్యూస్:** మెదక్ పట్టణంలో ని 14 వ వార్డులో శుక్రవారం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్( టీయూడబ్ల్యూజే యు ) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ రియాజుద్దీన్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇంతియజుద్దిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ అలి, జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ సబ్దర్ అలి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెట్టడానికి గ్రామసభలు

### బిజెపి జిల్లా నాయకుడు శంకర్ గౌడ్

**రామాయంపేట జనవరి 24 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చేపడుతున్నాయని బిజెపి పార్టీ జిల్లా నాయకుడు శంకర్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో 10 ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలను హామీల పేరిట కాలయాపన చేసిందని అదే తప్పు, కాంగ్రెస్ పార్టీ నేడు అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీ ల పేరిట ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత



ఆ హామీలను పూర్తిగా మర్చిపోయిందని దుయ్యబట్టారు. నేడు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పేరిట నిర్వహించి గ్రామసభలు ఏమాత్రం ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవని అన్నారు. కేవలం టూ తో మంత్రంగా మాత్రమే వీటిని నిర్వహిస్తున్నారని, అరుహైన వారి పేర్లు జాబితాలో లేకపోవడం వల్ల ప్రజల నుండి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఈ విషయంలో ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలను సైతం అధికారులు నమోదు చేసుకోవాలని దుస్థితినిలకు ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా స్పష్టమైన వైఖరి అవలంబించి విధివిధానాలు అధికారులకు వివరించి అర్హులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం

**నర్సాపూర్ , జనవరి 24 సిరి న్యూస్:** ఒక పూట ఆహారం తీసుకోకపోతే నీరసంగా ఉంటుంది అలాంటి ఒక వ్యక్తి వారం రోజులపాటు నీరు ఆహారం తినకుండా ఉన్నారు మృత్యుంజయుడు గా బయటకు వచ్చాడు. కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఈనెల 18 వ తారీఖున మెదక్ మండలం అవుసలపల్లి గ్రామానికి చెందిన నాగారం మల్లేశం(56)నర్సాపూర్ పట్టణంలో తప్పిపోయినట్టు సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గుర్తించారు. కుటుంబ సభ్యులు నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో లో ఫిర్యాదు చేశారు. రెండు రోజులపాటు నర్సాపూర్ పట్టణ పరిసరాలలో వెతికిన ఎక్కడ జాడ తెలియలేదు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ముందు అండర్ డ్రైనేజ్ లో ఎవరో ఒక మనిషి ఉన్నట్టు స్థానికులు గమనించారు.సమీపంలో ఉన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్ కు ఈ సమాచారం తెలియడంతో స్థానికుల సహాయంతో అతన్ని బయటకు తీశారు.వారం రోజుల పాటు నీరు ఆహారం తినకుండా అండర్ డ్రైనేజీ లో ఉండి మృత్యుంజయుడు గా బయటకు వచ్చారని భూమి మీద నూకలు బాకీ ఉన్నాయని స్థానికులు చర్చించుకున్నారు. పోలీసులు వచ్చి అతనిని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.





## రుణమాఫీపై గ్రామసభలో అధికారుల నిలదీత

- అర్హుల జాబితాలో పేర్లు లేకపోవడంతో ప్రజల ఆందోళన



**ఝరాసంగం జనవరి 24 సిరి న్యూస్:** తమ గ్రామంలో అర్హులైన వారందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం పట్ల వనంపల్లి గ్రామ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం ఝరాసంగం మండ లంలోని వనంపల్లితో పాటు బిడకన్న, చిలేపల్లి, చిలేపల్లి తండా,బొర్గావ్, చిలేమా మిడి, ఈదులపల్లి,గుంత మర్పల్లి, కం బాలపల్లి,కుప్పానగర్,ప్యారవరం గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. వనంపల్లిలో రైతు భరోసాపై సిద్దాపూర్ క్లస్టర్ ఏఈఓ సుకుమార్ మాట్లాడుతుండగా రైతు లు అడ్డుకొని ముందుగా రుణమాఫీ గురించి చెప్పాలని డిమాండ్ చేశారు.గ్రామంలో 2 లక్షల వరకు బ్యాంకులో రుణమున్న వారికి సగం మందికి కూడా ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని,రుణమాఫీకి అర్హులైన జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని రైతులు కోరారు. నాలుగో విడతలో రుణమాఫీ జరిగినట్లు జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ బ్యాంకులో మాత్రం డబ్బులు ఇంతవరకు జమ చేయలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సర కాలంగా తమకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని మరికొందరు అధికారులను ప్రశ్నించారు.బ్యాంకు నుండి నాలుగు విడతలుగా వచ్చిన జాబితా ప్రకారమే రైతులకు రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ కానీ రైతుల జాబితా తమ వద్దలేదని ఏఈఓ సుకుమార్ సమాధానం ఇచ్చినప్పటికీ రైతులు శాంతించలేదు.అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందుతుందని, కొత్తగా పాస్ బుక్కులు వచ్చిన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏఈఓ సూచించారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల కోసమై రూపొందించిన జాబితాలోని పేర్లను అధికారులు చదివి వినిపించారు.అయితే పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల అర్హుల జాబితాల్లో తమ పేర్లు లేకపోవడం పట్ల ప్రజలు అధికారులను నిలదీసి ప్రశ్నించారు. ఇళ్ల మంజూరు కోసం ఫోటోలు దిగిన అర్హుల జాబితాలో చేర్చకపోవడం పట్ల ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ అధికారులు ప్రజలను బుజ్జగించినప్పటికీ ప్రభుత్వ పథకాల కోసం ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొల్చారంలో ప్రజా పాలన గ్రామసభ గందరగోళం

**కొల్చారం, జనవరి 24 సిరి న్యూస్:** .మండల కేంద్రమైన కొల్చారంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో గందరగోళం నెలకొంది. శుక్రవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక అధికారి గఫర్ మియా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా.. అంతా గందరగోళం నెలకొంది.ఇందిరమ్మ ఆత్మీయ. పథకంలో అన్ని పేర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు రావడం విస్మయానికి గురిచేసింది. ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకున్న కొంతమంది పేర్లు చెప్పు మాత్రమే రావడం పట్ల టిఆర్ఎస్ బిజెపి నాయకులు, అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా



తహసిల్దార్ గఫార్ మియా మాట్లాడుతూ ఇప్పటికైనా మించిపోయింది లేదని అన్ని విషయాలపై విచారణ జరిపి. చర్యలు తీసుకుంటామని అన్నారుఅర్హులైన అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని ఇంకా సమయం ఉందని దీని గురించి. దిగులు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ కరెంట్ ఉమాదేవి రాజా గౌడ్.మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, మండల పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్రమ్, గంగసాని మహేశ్వర్ రెడ్డి.చోరీ గారి చిన్న రాములుభారతీయ జనతా పార్టీ నాయకులు చింతల యాదగిరి, తమ్మలి సంతోష్ కుమార్, కృష్ణ, నారాయణ. అనిల్ కుమార్, సారా దుర్గయ్య, గ్రామ కార్యదర్శి అంజయ్య సహకార సంఘం చైర్మన్ మనోహర్వి,విధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పదేండ్లు ఉండి ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా?

### మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**గజ్వేల్, జనవరి 24 (సిరి న్యూస్) :** గత పదేండ్లు అధికారంలో ఉండి ఏనాడైనా గ్రామసభలు నిర్వహించి ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని లక్ష్యంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల మధ్యనే లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఏనాడైనా గజ్వేల్ నియోజకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి ఏనాడైనా గజ్వేల్ కు వచ్చిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడు లేడని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో అధికారుల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు.నియోజవర్గానికి చెందిన కొంతమంది బిఆర్ఎస్ నేతలు తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మీడియా సమావేశాలు నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఇందిరా పార్క్ నుంచి కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నయా పైసా నష్టపరిహారం ఇవ్వకుండా ఇల్లు లేని నిరుపేదలుగ మార్చారని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు చేరకుండా బిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని సర్దార్ ఖాన్ ఘాటుగా విమర్శించారు.కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని తన వ్యక్తిగత కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారని, స్థానిక ఎమ్మెల్యే మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ ప్రజల సమస్యలు తీర్చాలని ఏం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వహీద్, సమీర్, జంగం రమేష్ గౌడ్, ఊడేం శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, జాకీర్, అరుణ్ తదితరుల పాల్గొన్నారు

# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు



- ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జనవరి 24 (సిరి న్యూస్)** : కంగ్టి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభల్లో శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణ ఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ పేదల పక్షాన ఉండే పార్టీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరాగాంధీ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాలను తెచ్చి పేదలకు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది. ఎక్కడో కొంత మంది రైతులకు కొన్ని కొన్ని చిన్న టెక్నికల్ సమస్యల వలన గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వనందుకు గాను రుణమాఫీ జరగలేదని అప్పుడు అర్హులైన రైతులను గుర్తించి వారికి కూడా రుణమాఫీ అయ్యే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల తహసిల్దార్ , ఎంపిడిఓ, అధికారులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫొటో తప్పనిసరిగా పెట్టాలి



**గజ్వేల్, జనవరి 24(సిరి న్యూస్):** గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటో తప్పనిసరిగా పెట్టాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. గణతంత్ర దినోత్సవం జనవరి 26, 1950న భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని ఆమోదించడం, దేశం గణతంత్ర దేశంగా మారడాన్ని సూచిస్తుందని జెండా ఆవిష్కరణ రోజున భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఫొటో తప్పని సరిగ పెట్టె విధంగా గజ్వేల్ డివిజన్ పరిదిలో అదేశాలివ్వాలని శుక్రవారం రోజు గజ్వేల్ ఆర్ డి ఓ చంద్రకళకి డిబిఎఫ్ అద్వర్యంలో వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్బంగా మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ రోజును గుర్తుచేసే వేడుకలు అద్భుతమైన సైనిక, సాంస్కృతిక ప్రదర్శనలను కలిగి ఉంటాయని న్యూఢిల్లీలో, సాయుధ దళాల సిబ్బంది సైనిక బలాన్ని విస్తృతంగా ప్రదర్శిస్తూ కర్తవ్య మార్గంలో కవాతు చేస్తారన్నారు. గొప్ప కవాతుతో ప్రారంభమైన వేడుకలు, రాజధాని న్యూఢిల్లీలో, రాష్ట్రపతి భవన్ (ప్రెసిడెంట్ హౌస్) సమీపంలోని రైసినా హిల్ నుంచి కర్తవ్య మార్గం వెంట, ఇండియా గేట్ దాటి, చారిత్రాత్మక ఎర్రకోట మీదుగా జరుగుతాయన్నారు. ఈ రోజున, కర్తవ్య మార్గంలో ఉత్సవ కవాతులు జరుగుతాయని, ఇది భారతదేశానికి నివాళిగా, భిన్నత్వంలో దాని ఏకత్వాన్ని సూచుస్తూందని తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు అందరు అదర్శంగా గొప్పగా జరుపుకునే జెండా ఆవుష్కరణ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ పరిధిలో ప్రతి జెండా ఆవిష్కరణ వద్ద మహనుబావుడు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ ప్రథిమను తప్పనిసరిగా పెట్టె విధంగా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, మండల అద్యక్షులు ఊశగారి చంద్రం పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

**సంగారెడ్డి, జనవరి 24 ( సిరి న్యూస్ ):** యువత ఖాళీగా కూర్చోకుండా ఏదో ఒకటి స్వయం ఉపాధి ఎంచుకొని అభివృద్ధి చెందాలని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలో చేరుకు బండి రసం షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.



# రసాభాసగా మారిన పేట గ్రామసభ



**పెద్ద శంకరంపేట, జనవరి 24 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన పెద్ద శంకరం పేటలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభ రసాభాసగా మారింది. ఇంతవరకు అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు రాకపోవడంతో పలువురు తమకు ఎందుకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాలేవని అధికారులను నిలదీశారు. పేట తహసిల్దార్ గ్రేసి బాయి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్ పేట పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు, పేట తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ అలుగుల సత్య నారాయణ, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని, నాయకులు ఆర్ఎన్ సంతోష్ కుమార్, సుభాష్ గౌడ్. గంగారెడ్డి, బాను, విఠల్ రెడ్డి, నరసింహ చారి, హరి కిషన్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

# బగులాముఖి శక్తిపీఠం ప్రధాన ద్వారానికి గేట్లు సమర్పించిన సృజని



**శివంపేట్, జనవరి 24(సిరిన్యూస్):** మెదక్ జిల్లా శివంపేట్ మండల బగలాముఖి శక్తిపీఠం "తదేవ లగ్నం సుదినం తదేవ. తారాబలం చంద్రబలం తదేవ." అని మన శక్తిపీఠంలో ఏ కార్యక్రమమైనా కేవలం చిత్తశుద్ధితో సంకల్పిస్తే అదే ముహూర్తబలంగా అద్భుతంగా జరగడం ఆరంభం నుండి మనందరం చూస్తూనే ఉన్నాము. ఇప్పుడు అలాంటిదే బగులాముఖి శక్తిపీఠం అడ్మినిస్ట్రేటర్ శ్రీ సూర్యకుమార్ కూతురు కుమారి సృజని అమ్మవారి ప్రధాన ద్వారానికి గేట్లు చేయించడానికి సంకల్పించి చేయించి సమర్పించి బగలాముఖి అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.

# వృద్ధాప్య పింఛన్లు మాత్రం ఆపకండి

**ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి**



**శివంపేట్, జనవరి 24(సిరి న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలోని దొంతి యూనియన్ బ్యాంకులో రైతుల ఖాతాను లాక్ వేయవద్దని బ్యాంకు మేనేజర్ ను మాజీ నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ర వెంకటరామిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతులు, ఖాతాదారులు పాల్గొ న్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మురళి




**గజ్వేల్, జనవరి 24 (సిరి న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి అన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 15, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరు పరచగా విచారణ చేసి 15 మందికి రూ.8 వేల జరిమాన, ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. జైలు శిక్ష పడిన వారిలో శేర్ల శివలింగం, నివాసం గజ్వేల్ పట్టణం, మంద పవన్, గ్రామం ఎల్కంటి, మండలం రాయపోల్ ఉన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

- గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం
- ఖేడ్ ఎమ్మెల్యే డా.సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 24 (సిరి న్యూస్):** నాగల్ గిద్దా మండల పరిధిలోని కారస్ గుత్తి గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేద అర్హులైన వారికి పథకం అమలు చేస్తాంఅని ఎమ్మెల్యే అన్నారు.తెలంగాణ ఏర్పడిన మొదటి సంవత్సరంలో 16 వేయిల కోట్ల మిగులు బడ్జెట్ తో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అప్పజెప్పారు. కానీ ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి 7 లక్షల కోట్ల అప్పుతో మన కాంగ్రెస్ ప్రభుత్వ అప్పజెప్పారు. రాష్ట్రన్ని మొత్తం అప్పుల కుప్పగా మార్చారు. ఎంతో మంది కాంట్రాక్టర్ లకు బిల్లు కూడా ఇవ్వకుండా మన నెత్తిన పెట్టి వెళ్ళారు కావున వారు. చేసిన అప్పులకు మిత్తిని కడుతూ ప్రజలకు కావలిసిన పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, పేద ప్రజలకు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదు ఎమ్మెల్యే అన్నారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడి తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందివ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గ్రామంలోని రైతు బీమా లబ్ధిదారులకు చెక్కులను అందిఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, ఎంపిడివో శంకరయ్య స్వామి మాజీ ఎంపీపీ,మాణిక్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, గుండే రావు పాటిల్,ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్,శ్రీకాంత్ పీఏసీఎస్ ఛైర్మెన్,సచిన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్,అశోక్ రెడ్డి పీఏసీఎస్ ఛైర్మెన్ పండరి నాథ్ మాజీ ఎంపిటిసి,నారాయణ జాదవ్,విఠల్ రెడ్డి, సోపన్ రావు, అంబ్రెష్,రూఫ్ సింగ్ మంజి జడ్పీటీసీ,ఆకాశ్ రావు పాల్గొన్నారు.

## ఇటుక బట్టిలో విద్యార్థులకు అవగాహన ర్యాలీ



**గుమ్మడిదల రూరల్, జనవరి 24 సిరి న్యూస్:** గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ పరిధిలో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఇటుక బట్టీలలో విద్యార్థులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు బాలికల విద్యా ప్రాధాన్యతను గురించి వివరించారు.యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ.. "బాలికలు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. వారి అభివృద్ధి సమాజ అభివృద్ధి అని గుర్తించి అందరూ మద్దతుగా ఉండాలి" అని నాయకులు కోరారు. విద్యే మాత్రమే జీవనంలో మార్గదర్శకంగా నిలుస్తుందని, విద్య ద్వారా బాలికలు తమకున్న సామర్థ్యాలను గుర్తించి విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. బాలికల హక్కులు, సమాన అవకాశాలు, విద్యా ప్రాముఖ్యత గురించి అవగాహనను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, యువజన సంఘం నాయకులు వడ్డే ఎల్లయ్య, మంద భాస్కర్ రెడ్డి, చెన్నం శెట్టి ఉదయ్ కుమార్, హెచ్ఎం రతన్ కిషోర్, సి.ఆర్.పి మురళి, ఐదే ఎట్ అక్షన్ ఆర్గనైజేషన్ వారి విద్యా వాలంటీర్లు నాయక్ దుర్యోధన్, జన చైతన్య కళా సమస్త కళాకారులు రొయ్యపల్లి రవి, జీవన్ కుమార్, సంగం సభ్యులు నవీన్ సాగర్, విష్ణువర్ధన్ ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్







**మెదక్ రూరల్, శుక్రవారం 24 సిరి న్యూస్:** మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం హవేలి ఘనపూర్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని శమ్నా పూర్ తాండా, కొచ్చెరువు తాండా, స్కూల్ తాండాల్లో పిడబ్ల్యుడీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హావేలి ఘనాపూర్ మండల కేంద్రంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.అనంతరం మండలంలోని శుక్లాల్ పేట తాండలో రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజక వర్గాన్ని అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. తదంతరం మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం మరియు నూతన దుకాణముల సముదాయాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడుతుంది: ఎమ్మెల్యే

- నూతన అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభం



**నారాయణఖేడ్, జనవరి 24 సిరి న్యూస్:** నాగల్ గిద్దా మండల పరిధిలోని మోర్గి గేట్ వద్ద నూతన అవుట్ పోస్ట్ నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్ ను జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రూపేష్, అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్ వలన కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ 3 రాష్ట్రాలకు సంబంధించిన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వేరే మండలాలలో కూడా పోలీస్ స్టేషన్ భవనాలను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపనపోలేదు. కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డాక ఎక్కడైతే ప్రభుత్వ సొంత భవనాలు లేఒ అక్కడ కొత్త భవనాలకు ప్రతిపాదనలు పంపి నిర్మించే విధంగా చూస్తామన్నారు.నాగల్ గిద్ద మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేద్దామని మోర్గి గ్రామ శివారులో గత కొద్దిరోజులు యిక్కడికి ఆర్డీవో తో కలిసి భూమిని పరిశీలించడం జరిగింది. తప్పకుండా మన నారాయణఖేడ్ నియోజక వర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ తెచ్చి అనేకమంది యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. వారితోపాటు నారాయణఖేడ్ సిఐ మండలాల ఎస్ ఐ నగల్ గిద్ద మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బాలికలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

- పాఠశాల హెచ్ఎం మహాదేవుని భాస్కర్
- ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



**గజ్వేల్, జనవరి 24(సిరి న్యూస్):** బాలికలు భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని ఎంపీయుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహాదేవుని భాస్కర్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో సిసిసి, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు బాలిక విద్యా ప్రాముఖ్యత అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించి వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతూ సిసిసి తరపున ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహించడం హర్షనీయమని అన్నారు. బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. సిసిసి కో ఆర్డినేటర్ శ్వేత, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకారం కోశాధికారి సుజాత మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకునే క్రమంలో బాలికలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించడం, వారి విద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని స్పష్టం చేశారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య,వైద్యం,క్రీడలు,సాంస్కృతిక,మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మహిళలకు ప్రోత్సాహం ఉంటే ఈ రంగమేదైనా దూసుకుపోగలమని నేటి మహిళలు నిరూపిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సి సి సి దుర్గయ్య, రిపోర్టర్ బాబు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు



- 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యం
- కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, జనవరి 24 ( సిరి న్యూస్ ):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 25 జనవరి 2025 నేషనల్ ఓటర్స్‌డే ను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అన్నారు . 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని,తమ ఓటు హక్కును ఉపయోగించి దేశాభివృద్ధికి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజా స్వామ్యం. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతంగా కొనసాగడంలో ఓటు హక్కు అమూల్యమైనదిగా నిలుస్తుంది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముగ్గుల పోటీ నిర్వహించటం తో రంగు రంగుల ముగ్గుల పోటీలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు . భారతదేశ ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సహోదరత్వం వంటి అంశాలను ప్రతిబింబించేలా ముగ్గులు వేస్తూ పాల్గొన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ విజయవంతం చేయాలి

- బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి



**గజ్వేల్,జనవరి 24(సిరిన్యూస్):** ఈనెల 26 నుంచి నిర్వహించనున్న తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ విజయవంతం చేయాలని సీనియర్ బిజెపి నాయకులు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారం గురువారెడ్డి అన్నారు.శుక్రవారం రోజు ఆయన సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 26 నుంచి స్థానిక ఐఓసీ గ్రౌండ్స్ లో సిద్దిపేట జిల్లా స్థాయి తెలంగాణ గోల్డ్ కప్ 2025' క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు అన్నారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 20 జట్లు నాలుగు గ్రూపులుగా లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాలలో తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు .తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు త్వరలో బీసీసీఐ గుర్తింపు లభిస్తుందని తెలిపారు. బీసీసీఐ గుర్తింపు తర్వాత అన్ని జిల్లా కేంద్రాలతో పాటు గజ్వేల్ లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించి వారిని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ హరి ప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకులు కుడిక్యాల రాములు, నత్తి శివ కుమార్,గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్, గజ్వేల్ మండలం బిజెపి అధ్యక్షుడు అశోక్ గౌడ్, కుకునూరుపల్లి మండల బిజెపి అధ్యక్షుడు సంపత్ రెడ్డి, బిజెపి కౌన్సిల్ సభ్యుడు వెంకట్ రెడ్డి,నాయకులు నాయిని సందీప్, నరసింహా, నాగేందర్, భాస్కర్ రెడ్డి,, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# కనక్షన్ ఇవ్వడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



- ఫలితంగా ఎండుతున్న పంట పొలాలు
- డిడి కట్టి ఏండ్లు గడిచినా పట్టించుకోని అధికారులు
- న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు

**రామాయంపేట జనవరి 24 (సిరి న్యూస్):** తమకు విద్యుత్ కనక్షన్ కావాలని రామంపేట విద్యుత్ శాఖ అధికారులకు డిడి కట్టి సంవత్సరాలు గడిచిన ఇప్పటి వరకు లైన్ కలపడం లేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు తన వ్యవసాయ పొలం వద్దకు విద్యుత్ కనెక్షన్ కావాలని గత మూడున్నర సమస్యల క్రితం విద్యుత్ అధికారులకు డిడి కట్టడం జరిగిందని రైతు తెలిపారు. అయితే ఇప్పటి వరకు సంబంధిత అధికారులు తనకు ఇలాంటి కనెక్షన్ ఇవ్వకపోవడంతో పాటు, అధికారులు మారుతున్నారు తప్ప తనకు సరైన సమాధానం చెప్పకపోవడంతో పాటు న్యాయం జరగడం లేదని రైతు బోరున విలపించడం జరిగింది. సమస్యల క్రితం డిడి కట్టినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో అప్పటినుండి తన భూమిని సరైన విధంగా సాగు చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ప్రస్తుతం వరి నారు వేసినప్పటికీ విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల నీళ్లు లేక ఎండిపోయే దశకు వస్తుందని ఆవేదన చెందడం జరుగుతుంది. తనకున్న రెండు బోర్లలో ఒకదానికి డిడి కట్టినప్పటికీ దానికి సైతం కనెక్షన్ ఇవ్వడంలేదని అన్నారు. ఈ విషయంలో సంబంధిత కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి బోరున విలపించడం జరుగుతుంది. పేద స్థితిలో ఉన్న తనకు అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అర్థం కావడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతుంది.

# రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ

**రామాయంపేట, జనవరి 24 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు ఎకరాకు 6000 చొప్పున రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం ఈనెల 26వ తారీఖున ప్రారంభం జరుగుతుంది. ఇందులో భాగంగా 1-1-2025 తేదీలోపు కొత్తగా పట్టదారు పాస్ పుస్తకం పొందిన రైతులందరూ వెంటనే రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని రామయంపేట మండల వ్యాప్తంగా 767 మంది రైతులకు కొత్తగా పట్ట పాస్ పుస్తకాలు జారీ చేయడం జరిగిందని వీరందరూ వెంటనే తమ వ్యవసాయ పట్ట పాసు పుస్తకం జిరాక్స్ బ్యాంకు ఖాతా ,ఆధార్ కార్డు జిరాక్స్ ను వ్యవసాయ కార్యాలయంలో గాని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు గాని వెంటనే అందజేయాలని ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్, సాయి కృష్ణ, ప్రవీణ్ ,సందీప్ తో పాటుగా రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**కొల్చారం, జనవరి 24 సిరి న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరెల్లి అనిల్ అన్నారు శుక్రవారం పైతర గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ అధికారులు నిర్వహించడం జరిగింది, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా ఇద్దరమ్మా ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల మంజూరు కోసం తెలంగాణ ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తూ పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో ముందుకెళ్తుందని వారు తెలిపారు.

# అంగన్వాడి భవనం కోసం స్థల పరిశీలన



**రామయంపేట జనవరి 24 (సిరి న్యూస్) :** రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కుల పెద్దలు ఆయా పార్టీల నాయకులు స్థల పరిశీలన చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ అందరికీ ఆమోదయోగ్యమైన స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

# ఎల్ఈడి లైట్లు అందజేసిన పిఎసిఎస్ చైర్మన్



**శివంపేట్ జనవరి 24 సిరి న్యూస్:** శివంపేట్ మండల పోతులబోగూడ గ్రామంలో గత కొన్ని రోజులకి గ్రామస్తులు అందరూ కలిసి శివంపేట్ మండల పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాకు రాత్రి సమయంలో ఇబ్బంది అవుతుందని చెప్పడంతో తన సొంత నిధులతో అక్షరాల 15 వేల రూపాయలు విలువ గల వీధి దీపాలు గ్రామస్తులకు అందజేయడం జరిగింది. గ్రామస్తులు అందరు కలిసి మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్, విశ్వనాథం, గ్రామస్తులు సీవీఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



శివంపేట్ మండల్ నవాబుపేట గ్రామానికి చెందిన శర్వాణి కిష్టమ్మ అనారోగ్యం బాగా లేక మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు బి ఇంద్రేష్ ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యస్.భాస్కర్, యస్.సత్యనారాయణ, యస్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. **-శివంపేట్, జనవరి 24 (సిరి న్యూస్ )**